**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది: 15 నవంబరు, 2017.**

## ఉపాధ్యాయుల అరెస్టులకు ఖండన

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈరోజు ఛలో అమరావతి కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) నాయకులను అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్రకమిటీ ఖండిస్తున్నది. సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని కొంతకాలంగా అనేక రూపాల్లో తమ ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. ఫలితంగానే నేడు ఛలో అమరావతి కార్యక్రమాన్ని ఉద్యోగులు చేపట్టారు. కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి నిన్నటినుండి ఉపాధ్యాయ సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. విజయవాడలో శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహించడానికి వచ్చినవారిని సైతం వందలాదిమంది పోలీసులను రంగంలోకి దింపి భయానక వాతావరణం సృష్టించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నది. అరెస్టు చేసిన ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ హృదయరాజు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ఫ్యాప్టో కో–చైర్‌పర్సన్స్ పాండురంగ ప్రసాద్, జొసెఫ్ సుధీర్‌బాబు, పి.కృష్ణయ్య ఇతర ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

రాష్ట్రంలో 1,84,000 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెన్షన్ రద్దు చేసి, కనీస సామాజిక భద్రత లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం అమలు చేయడం అన్యాయం. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణలలో భాగంగా సిపిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టాయి. ఈ ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వ చర్యను సిపిఐ(యం) ఖండిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ఫండ్ రెగ్యులరేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (పిఎఫ్ఆర్‌డిఏ)తో ఒప్పందం రద్దు చేసుకోవాలని, సిపిఎస్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నది. సిపిఎస్ విధానాన్ని రద్దుచేస్తూ అసెంబ్లీలో వెంటనే తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి